నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

లైబ్రేరియన్ ఉద్యోగ విరమణ

నవతెలంగాణ-తాండూర్

తాండూర్ లైబ్రేరియన్ గజ్జల రమేష్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశాడు. లైబ్రరీ ఆవరణలో పాఠకులు, స్థానికులు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్.మహేందర్‌రావు, ఎండి ఈసా, ఎంపీడీవో పి.శ్రీనివాస్ హాజరయ్యారు. విరమణ పొందిన లైబ్రేరియన్ రమేష్ దంపతులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దత్తు దొర, ఎలుక రాంచందర్, ప్రభాకర్, సదానందం, లైబ్రరీ సిబ్బంది, పాఠకులు, స్థానికులు పాల్గొన్నారు.



విద్యార్థులు సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యార్థులు సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకొని సైంటిస్ట్‌గా ఎదిగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కల్చరల్ కమిటీ కన్వీనర్ మెస్రం రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాజీ ఎంపీ సోయం మతిభ్రమించి మాట్లాడుతున్నాడు : ఎంపీ నగేష్



నవతెలంగాణ-తలమడుగు

మాజీ ఎంపీ సోయం బాపురావు ఇటీవల మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఎంపీ గొడెం నగేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోయం బాపురావు బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఆ పదాలు తాము కూడా వాడొచ్చని కానీ తమకు సంస్కారం ఉందని పేర్కొన్నారు. సీసీఐ, రైల్వేపై మాట్లాడడం, ఎంపీ నిధులు దుర్వినియోగం చేశామని అనడం ఆయన తెలిసి మాట్లాడుతున్నారో తెలియక మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఎంపీ నిధులతో ఇల్లు కట్టానని, పెండ్లి చేశానని స్వయంగా చెప్పారని తెలిపారు. ఈ విషయాన్ని మర్చి పోయావా? అని ప్రశ్నించారు. తెలిసీ తెలియక అవగాహన లేక మతిభ్రమించి గోరీలు కడతా అంటూ మాట్లాడడం అహంకారానికి నిదర్శనమన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి రాజు, సీనియర్ బిజెపి నాయకులు కనపర్తి చంద్రకాంత్, మండల నాయకులు స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, గెల్ల మహేందర్, నక్క ధనుంజయ్, బోండ్ల వెంకటస్వామి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్‌ఐకి క్షమాపణ చెప్పాలి



నవతెలంగాణ-మంచిర్యాల

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తీగల్‌పహాడ్ పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో ఉన్న ఎస్‌ఐ సుగుణాకర్ విధులకు ఆటంకం కలిగించడంతో పాటు దుర్భాషలాడిన అగ్రవర్ణ నాయకుల తీరును జిల్లా బీసీ సంఘం నాయకులు ఖండించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో బీసీలు నేటికీ అన్యాయానికి గురవుతున్నారన్నారు. జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉన్న బీసీలపై అగ్రవర్ణాలు చిన్నచూపు చూస్తున్నాయని తెలిపారు. ఎస్‌ఐని దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించిన వారిపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దుర్భాషలాడిన వారు వెంటనే ఎస్‌ఐకి క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీసీ జాక్ కన్వీనర్ చుంచు రాజ్‌కిరణ్, బీసీ సమాజ్ అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్, మహేష్ వర్మ, బొలిశెట్టి లక్ష్మణ్, సదానందం పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతిపై వెళ్తున్న రాందాస్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 గనిలో గ్రూప్ ఏజెంట్‌గా విధులు నిర్వర్తించి సింగరేణి కార్పొరేట్ బిజినెస్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్తున్న రాందాస్‌కు ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాలువాలతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చింతం రవికిరణ్, గని మేనేజర్ లక్ష్మీ నారాయణ, గని సంక్షేమాధికారి భార్గవ్, గని ఫిట్ ఇంజనీర్ రఘు, నందకిశోర్, సర్వే అధికారులు, ఓవర్మెన్‌లు, ఫోర్మెన్ లు, సీనియర్ నాయకులు సెగ్గం శ్రీనివాస్, చింతం సత్తయ్య, రాంటెంకి మల్లేష్, యువ నాయకులు గెల్లి మనోహర్, రెమ్మ నిశాంత్, రెక్కల తిరుపతి, మెరుగు శ్రీనివాస్, గాజుల సురేష్ పాల్గొన్నారు.

నేడు జిల్లాకు హైకోర్టు న్యాయమూర్తి రాక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలో శనివారం హైకోర్టు కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుకా యారా పర్యటించనున్నట్లు జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్‌రావు తెలిపారు. జిల్లా కోర్టులో డిస్పెన్సరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జస్టిస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 5 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 10 గంటలకు చేరుకోనున్నారని, 10.30కు జిల్లా కోర్టుకు రానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మరుసటి రోజు ఆదివారం ఉదయం హైదరాబాద్‌కు కారులో తిరుగు ప్రయణం కానున్నారని వెల్లడించారు.

ఈఎస్‌ఐ ఆసుపత్రిని కొనసాగించాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్‌ఐ ఆసుపత్రిని యథాతథంగా కొనసాగించాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. స్థానిక కార్మికులకు గత కొన్నేళ్ల నుండి సేవలందిస్తున్న ఈ ఆసుపత్రిని ఇక్కడి నుండి తరలిస్తే కార్మికులు వైద్య సేవలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

త్రిముఖ పోరు..!

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ
- అభ్యర్థుల గెలుపోటములపై విస్తృతంగా చర్చలు
- విజయంలో కీలకం కానున్న రెండో ప్రాధాన్యత ఓట్లు
- బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం
- ఈ నెల 3న ఫలితాలు వెల్లడి

శాసనమండలి ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇక అందరి దృష్టి ఫలితాలపైనే కేంద్రీకృతమవుతోంది. పోటీ చేసిన అభ్యర్థుల్లో ఎవరు గెలుస్తారో రాజకీయ, సామాజిక విశ్లేషకులు అప్పుడే ఓ అంచనాకు వస్తున్నారు. పట్టభద్రుల్లో ఎవరిని విజయం వరిస్తుంది..ఉపాధ్యాయ స్థానంలో ఎవరు గెలుస్తారు..ఎవరికి అధికంగా మొదటి ప్రాధాన్యత ఓట్లు పడ్డాయి..విజయంలో రెండో ప్రాధాన్యత ఓట్లు కీలకం అవుతాయా..? అనే చర్చలు తీవ్ర స్థాయిలో జరుగుతున్నాయి. ప్రస్తుతం ఏ నలుగురు కలిసినా వీటిపైనే ప్రధానంగా చర్చించడం కనిపిస్తోంది. ప్రధానంగా కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో మూడు ప్రధాన పార్టీల మధ్య త్రిముఖ పోరు తీవ్రస్థాయిలో ఉంటుందని భావిస్తున్నారు. మరోపక్క ఉపాధ్యాయ స్థానంలోనూ ఓ ప్రధాన పార్టీతో పాటు కీలక సంఘాల మధ్య పోటీ తీవ్రంగా కనిపించిందని చెబుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది.



గురువారం జరిగిన ఎమ్మెల్సీ పోలింగ్‌కు బారులు తీరిన ఓటర్లు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ నియోజకవర్గం పోలింగ్ ముగిసింది. 15 జిల్లాలు 42శాసనసభ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉన్న ఈ నియోజకవర్గంలో పట్టభద్రుల స్థానంలో 56 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నియోజకవర్గం పరిధిలో 3,55,159మంది ఓటర్లు ఉండగా 2,50,106మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 2,26,765మందికి గాను 1,62,561మంది ఓటు వేయగా మహిళలు 1,28,392మంది ఉండగా 87,544మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 70.42శాతం పోలింగ్ నమోదైంది. ఇక ఉపాధ్యాయ స్థానంలో 27,088మంది ఓటర్లు ఉండగా 24,895మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 16,932మందికి గాను 15,743మంది ఓటేశారు. మహిళలు 10,156మందికి గాను 9152మంది ఓటు హక్కు వినియోగించుకోగా 91.90శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. ఇతరుల్లో ఇద్దరు ఉండగా ఒకరు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు.

త్రిముఖ పోరు..?

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గంలో పట్టభద్రుల స్థానంలో 56మంది అభ్యర్థులు చేశారు. ఇందులో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి వూట్కూరి నరేందర్‌రెడ్డి, బీజేపీ నుంచి అంజిరెడ్డి, బీఎస్పీ నుంచి ప్రసన్న హరికృష్ణ పోటీచేయగా.. వివిధ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా మిగితా వారు బరిలో నిలిచిన సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన పోలింగ్ సరళిని బట్టి మూడు ప్రధాన పార్టీల మధ్యనే విజయావకాశాలు అధికంగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. వీరితో పాటు మరికొందరు స్వతంత్ర అభ్యర్థులు బాగానే ఓట్లు సాధించే అవకాశం ఉన్నా ఆశించిన స్థాయిలో పడలేదని తెలుస్తోంది. ఉమ్మడి నాలుగు జిల్లాలో పోలింగ్ సరళిని పరిశీలిస్తే ఈ ముగ్గురు అభ్యర్థుల వైపు పట్టభద్రులు మొగ్గుచూపినట్లు కనిపిస్తోంది. మొదటి ప్రాధాన్యత ఓట్లు తమకే అధికంగా పడ్డాయని కాంగ్రెస్ భావిస్తుండగా.. బీజేపీ సైతం అదే ధీమాతో ఉన్నట్లు కనిపిస్తోంది. ఇక బీఎస్పీ సైతం విజయంపై నమ్మకం పెట్టుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయా జిల్లాలు, సామాజిక వర్గాల వారీగా లెక్కలు వేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో విజయం తమదంటే..తమదేనని ఆయా పార్టీల నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క మొదటి ప్రాధాన్యత ఓట్లతో విజయం తేలే అవకాశం లేకపోతే రెండో ప్రాధాన్యత ఓట్లు కీలకం కానున్నాయి. దీంతో అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతం కావడం ఆసక్తికరంగా మారింది. మరోపక్క కొందరు స్వతంత్ర అభ్యర్థులు సైతం వారి సామాజిక వర్గంతో పాటు వివిధ వర్గాల పట్టభద్రులు తమకు అనుకూలంగా ఓటు వేశారనే నమ్మకంతో ఉన్నారు.

ఉపాధ్యాయ స్థానంలోనూ అదే పోటీ..!

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ నియోజకవర్గంలోనూ ముగ్గురు అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 15మంది అభ్యర్థులు పోటీ చేశారు. బీజేపీ అభ్యర్థిగా మల్క కొమురయ్య పోటీ చేయగా..ఈయనకు కొన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి. ఇక పీఆర్‌టీయూ-టీఎస్ నుంచి వంగ మహేందర్‌రెడ్డి, టీపీటీఎఫ్-టీఎస్‌యూటీఎఫ్ పక్షాన అశోక్‌కుమార్ పోటీ చేశారు. మిగితా అభ్యర్థులు సైతం వివిధ సంఘాల తరఫున పోటీ చేసినా ప్రధానంగా ఈ ముగ్గురు అభ్యర్థుల మధ్యనే పోటీ ఉంటుందని ఉపాధ్యాయవర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్ సరళిని బట్టి విజయావకాశాలపై ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. ఇందులో కూడా ప్రాధాన్య క్రమంలో ఓటింగ్ ప్రక్రియ ఉండటంతో తొలి, రెండో ప్రాధాన్యత ఓట్లపై చర్చలు జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే బ్యాలెట్ బాక్సులు నియోజకవర్గ కేంద్రమైన కరీంనగర్‌కు తరలించగా..ఈ నెల 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అదే రోజు సాయంత్రం వరకు ఫలితాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

భద్రత మరింత కట్టుదిట్టం..!

- ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొత్తగా రెండు సబ్ డివిజన్, ఒక సర్కిల్ కార్యాలయం
- 4 ట్రాఫిక్, 2 మహిళా పోలీస్‌స్టేషన్ల ఏర్పాటు
- 7 పోలీస్‌స్టేషన్ల స్థాయి పెంపు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన పోలీసు శాఖ

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు శాఖను మరింత పటిష్టం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆ శాఖ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించింది. రేపో మాపో ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు అమోదం తెలుపనుంది. ఇదే జరిగితే ఉమ్మడి జిల్లాలో పోలీసు సేవలు ప్రజలకు మరింత దగ్గర కానున్నాయి.



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల అల్లర్లు పెరుగుతున్నాయి. సున్నిత అంశాలపై తరచుగా అల్లర్లు జరుగుతూ రోజుల తరబడి శాంతి భద్రతల సమస్య ఏర్పడుతోంది. ఫలితంగా ప్రజల రోజువారీ కార్యకలాపాలకు కూడా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఇది జిల్లా అభివృద్ధికి విఘాతం కలిగిస్తోంది. పోలీసు స్టేషన్‌లు దూరంగా ఉండడంతో పోలీసులు సకాలంలో ఘటనాస్థలాలకు చేరుకోలేక అల్లర్లను అదుపులో పెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. దూరాభారం పోలీసులకు అతి పెద్ద సవాల్‌గా మారుతోంది. అంతేకాకుండా రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా కూడా ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. ఎపుడో ఏళ్ల క్రితం మంజూరైన పోలీసు స్టేషన్‌లే ఇప్పటికీ కొనసాగుతున్నాయే తప్ప కొత్తగా మంజూరైనవి లేవు. ఇపుడు పోలీసు శాఖ కొత్త పోలీసు స్టేషన్‌లు, ట్రాఫిక్ మరియు మహిళా పోలీసు స్టేషన్‌లు, సర్కిల్, డివిజన్ కార్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు సబ్ డివిజన్ కార్యాలయాలు, ఒక సర్కిల్ కార్యాలయం, నాలుగు ట్రాఫిక్, రెండు మహిళా పోలీసు స్టేషన్‌లు, ఒక సాధారణ పోలీసు స్టేషన్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. అంతేకాకుండా ఏడు పోలీసు స్టేషన్‌ల అప్‌గ్రేడ్‌కు కూడా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అప్‌గ్రేడ్ అయిన పోలీసు స్టేషన్‌లలో సిబ్బంది సంఖ్య పెరగడంతో పాటు వసతులు కూడా మెరుగుపడనున్నాయి.

ఆదిలాబాద్ జిల్లాలో..

ఆదిలాబాద్ జిల్లాలో బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడలో పోలీసు సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. మావల, ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌ల స్థాయిని పెంచేందుకు నిర్ణయించారు. ప్రస్తుతం మావల పోలీస్‌స్టేషన్ 'ఎఫ్' కేటగిరీలో, ఉట్నూరు పోలీసు స్టేషన్ 'ఇ' కేటగిరీలో ఉండగా ఈ రెండింటిని 'డి' కేటగిరీలోకి అప్‌గ్రేడ్ చేయనున్నారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ జిల్లాలో మూడు కొత్త పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. నిర్మల్‌లో ఒక మహిళా పోలీసు స్టేషన్‌తో పాటు ట్రాఫిక్ పోలీసు స్టేషన్, భైంసాలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అదేవిధంగా నిర్మల్ టౌన్, భైంసా టౌన్ పోలీసు స్టేషన్‌లు ప్రస్తుతం 'డి' కేటగిరీలో ఉండగా వీటిని 'సి' కేటగిరీలోకి అప్‌గ్రేడ్ చేయనున్నారు.

మంచిర్యాల జిల్లాలో..

మంచిర్యాల జిల్లాలో మంచిర్యాల-2 టౌన్ పోలీసు స్టేషన్‌ను కొత్తగా ఏర్పాటు చేయనున్నారు. సీసీఎస్ నస్పూర్ పోలీసు స్టేషన్ ప్రస్తుతం ఇ కేటగిరీలో ఉండగా దీనిని డి కేటగిరీకి, మంచిర్యాల పోలీసు స్టేషన్ డి కేటగిరీలో ఉండగా దీనిని బి కేటగిరీకి అప్‌గ్రేడ్ చేయనున్నారు.

ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ జిల్లాలో జైనూర్‌లో కొత్తగా సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. దీని పరిధిలో కొత్తగా సిర్పూర్(యు) సర్కిల్ కార్యాలయాన్ని కూడా కొత్తగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాగజ్‌నగర్ టౌన్, ఆసిఫాబాద్ టౌన్‌లో కొత్తగా ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లు, ఆసిఫాబాద్‌లో మహిళా పోలీసు స్టేషన్ కొత్తగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. వాంకిడి పోలీసు స్టేషన్ ప్రస్తుతం 'ఇ' కేటగిరీలో ఉండగా దీనిని 'డి' కేటగిరీకి అప్‌గ్రేడ్ చేయనున్నారు. జైనూర్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల నేపథ్యంలో ఇక్కడ సబ్ డివిజన్ కార్యాలయంతో పాటు సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఉపాధి పనులు మార్చిలోగా పూర్తి చేయాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సిమెంట్ పనులను మాసాంతంలోగా పూర్తిచేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాంతో కలిసి అధికారులతో ఉపాధి హామీ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణం, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనులలో కూలీల హాజరు శాతం పెంపుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరితగతిని పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేసి, ఎంబి రికార్డులు అందజేయాలని తెలిపారు. సీసీ రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, 100 శాతం నాణ్యత పై దృష్టి సారించాలని తెలిపారు. ఉపాధి హామీ పనులలో కూలీల హాజరు శాతం పెంపొందించాలని, ఆ దిశగా అధికారులు కూలీలకు అవగాహన కల్పించాలని తెలిపారు. క్షేత్ర సహాయకులు, కార్యదర్శులకు లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు. అభివృద్ధి పనుల నిర్వహణ, నాణ్యత ప్రమాణాలలో నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్రవ్యాప్తంగా మార్చి 5 నుండి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, అదనపు ఎస్‌పి. ప్రభాకర్‌రావు, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ ఆర్డీఓ లోకేశ్వరరావు వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, దాదాపు 10 వేల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో సరిపడా ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్‌ఈ శేషారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రంజాన్ నెలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నవతెలంగాణ-నిర్మల్

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. ముస్లిములు ఉపవాసం ఉండే సమయాల్లో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మార్చి 2 నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లాలని సూచించారు. ప్రార్థన సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ సముదాయాలను అదనపు సమయాల్లో తెరిచి ఉండే విధంగా అనుమతించడం జరుగుతుందన్నారు. ముస్లింల సహాయార్థం టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో తాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని మతాల పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ రంజాన్ నెలలో ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా దుకాణాలను అదనపు సమయాల్లో తెరిచి ఉంచేందుకు అనుమతులు ఇస్తామన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్‌సింగ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | మార్చి 01, 2025 | www.navatelangana.com

వన్యప్రాణిని కాపాడిన గ్రామస్తులు

నవతెలంగాణ-కడెం



మండలంలోని చిట్యాల్ గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో వన్యప్రాణి చుక్కల దుప్పి పడి బయటకు వెళ్లేందుకు ప్రాణాలతో కొట్టుమిట్టులాడుతుండగా అటు మీదుగా వ్యవసాయ పనులకు వెళుతున్న గ్రామస్తులు జైపాల్, అనంత్‌రెడ్డి, నరేందర్ రెడ్డి గమనించి, అటవీ అధికారులకు సమాచారం అందించారు. దుప్పిని బావిలో నుంచి బయటకు తీసి అటవీ అధికారులకు అప్పగించారు. అదుపులోకి తీసుకున్న వన్యప్రాణిని సమీప అటవీ ప్రాంతంలో వదిలిపెట్టినట్లు కడెం ఎఫ్ఆర్ఓ గీతరాణి తెలిపారు. వన్యప్రాణిని కాపాడిన గ్రామస్తులను ఆమె అభినందించారు.

టైలర్స్ వృత్తులవారికి సన్మానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి ఆయన కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ టైలర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ వృత్తి చేస్తున్న సుభాష్, నరేందర్, మధుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, దినేష్‌రెడ్డి ఉన్నారు.



ప్రదర్శనలతో సృజనాత్మక శక్తి పెంపు



ఆదిలాబాద్‌టౌన్ : ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రదర్శనల వల్ల సృజనాత్మక శక్తి పెంపొందుతుందని ఆదిలాబాద్ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు అన్నారు. శుక్రవారం కళాశాలలో జరిగిన సృజన టెక్ ఫెస్టివల్-2025 కార్యక్రమంలో భాగంగా పలు విభాగాలకు సంబంధించిన విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించి, వాటి పనితీరు గురించి వివరించిన విధానం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు శాస్త్ర సాంకేతిక ప్రదర్శనలు ఎంతైనా అవసరముందని కొనియాడారు. కొత్తదనం ఉట్టిపడేలా ఉన్నాయని, పలు ఆవిష్కరణలు రాష్ట్ర స్థాయిలో సైతం పోటీ పడేలా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు విభాగాధిపతులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్ : ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ పేరుతో తన పరిశోధనలని ప్రతిపాదించారని అన్నారు. ఈ రోజును గుర్తు చేసుకుంటూ దేశ ప్రజలలో వైజ్ఞానిక స్ఫూర్తిని నింపడానికి ఫిబ్రవరి 28 తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఓ నాగ శ్రీనివాస్, డాక్టర్ యు.గంగాధర్, సూర్యసాగర్, జాకీర్, పవన్ కుమార్, నరేందర్, అర్చన, దిలీప్, డా.రంజిత్ కుమార్, వెంకట్ రెడ్డి, మురారి, రవీందర్, ఉమేష్, రహమాన్, హేమలత, అఫ్రీన్, సుభాష్, శ్రీనివాస్, సన గజాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నార్నూర్ : పోటీ ప్రపంచంలో సైన్స్ పాత్ర ఎంతో కీలకమని జిల్లా సార్మెడి దుర్గు పటేల్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని సేవాదాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు వివిధ రకాలుగా చేసిన సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి అడిగితెలుసుకున్నారు. ప్రాజెక్టులు చేసిన చిన్నారులను అభినందించారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐటీడీఏ రిటైర్డ్ ఈఈ రాథోడ్ భీంరావ్ నాయకులు న్యానోబా పుష్కర్, కోటగిరి విశాల్, జాదవ్ విద్యారాణి, ఆత్రం పరమేశ్వర్, జాదవ్ పరశురాం, జైవంత్ మహారాజ్, కార్యదర్శి శేఖర్, దినేష్ పటేల్, యూత్ సభ్యులు ఫడ్ రవి, రాజ్‌వీర్, పాఠశాల కరస్పాండెంట్ జాదవ్ ఉమాజీ, ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పవార్ బాపురావ్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

కడెం : మండలంలోని లింగాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో నేషనల్ సైన్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్, సైన్స్ క్విజ్, వాటర్, పొల్యూషన్ గురించి డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా లింగాపూర్ పాఠశాలలో పని చేస్తున్న సైన్స్ టీచర్లను బాలాజీ, శ్రీదేవి, విశ్వనాథ్ రెడ్డి, వాల్గోట్ కిషన్, మహేష్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బేల : మండల కేంద్రంలోని కీర్తన డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైన్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పుష్ప మాట్లాడుతూ సర్ సీవీ రామన్ రామన్ ఎఫెక్ట్ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. అంతకుముందు రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కిష్టారెడ్డి, అమోల్, సంజీవ్, ప్రియాంక సౌందర్య పాల్గొన్నారు.

నేరడిగొండ : మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శ్రీ సేవా పబ్లిక్ స్కూల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రాజెక్టు రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ గొప్పతనం తన ఆవిష్కరణల గురించి, దేశానికి చేసిన సేవ గురించి

విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. సర్ సీవీ రామన్ లాగే ప్రతి ఒక్క విద్యార్థి కూడా సైన్స్‌లో కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి, దేశ ప్రగతిలో తమ వంతు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పురుషోత్తంరెడ్డి, కల్పన, ప్రధానోపాధ్యాయులు నర్సింగ్‌దాస్, ఉపాధ్యాయులు కృష్ణ, దివ్య, లావణ్య, నస్రీన్, అంజలి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మల్ రూరల్ : సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు



కడెం : సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసిన ఉపాధ్యాయులు

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి సౌజన్య



నవతెలంగాణ-తలమడుగు

నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా సమితి కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య అన్నారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలలో జిల్లా న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రత్యేకంగా నేటి సమాజంలో ఆడ పిల్లల నుంచి మహిళల వరకు అక్కడక్కడ ఏం జరుగుతున్నాయో చూస్తూనే ఉన్నామన్నారు. నేటి విద్యార్థులు బ్యాడ్ టచ్ గుడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో ముఖ్యంగా అనేకమంది ఉచిత న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రత్యేక న్యాయస్థానం ఉందన్నారు. విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం వంట గదులతో పాటు తరగతి గదులనుపరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ అర్చన, న్యాయవాదులు అశోక్, ఉమేష్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలి

- తహసీల్దార్ రామ్‌చందర్



నవతెలంగాణ-కుభీర్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని తహసీల్దార్ రామ్‌చందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అన్ని వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించేలా చూడాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. అదే విధంగా విద్యార్థులకు ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని అన్నారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు వసతుల గురించి అడిగితెలుసుకొని అక్కడి నుంచి వంటగదిని పరిశీలించి ప్రతి రోజు వంట గదిని శుభ్రంగా ఉంచేలా చూడాలని తెలిపారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాణి, విద్యార్థులు ఉన్నారు.

విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మడావి గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ కార్డ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతితో కూడిన లేఖను పంపారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా రూ.8వేల కోట్లకు పైగా ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం మీదనే ఆధారపడి పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీలు పూర్తయిన వారి సర్టిఫికెట్లు తీసుకోలేకపోతున్నారని వాపోయారు. రియంబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోతే ప్రయివేట్ యాజమాన్యాలు, విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కనక దత్తాత్రి, జిల్లా నాయకులు మెస్రం శేఖర్, పెందూర్ హరీశ్, చౌహాన్ ఆశిష్, శ్రీను, ప్రీతిక పాల్గొన్నారు.

నాగదేవత గుడి వద్ద అన్నదానం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

అమావాస్యను పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాగదేవత ఆలయం వద్ద అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ప్రతి నెల అమావాస్య రోజున పేదలకు అన్నదానం చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో సజ్జనపు మధుసూదన్, ట్రస్ట్ సభ్యులు కోటగిరి గోపి, కందుల శేఖర్, శ్రీనివాస్, నందకిషోర్, హరి వర్మ ఉన్నారు.

కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉద్యోగ విరమణ పొందిన తరువాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం భీంపూర్ ఎస్సై మొహమ్మద్ కలీం ఉద్యోగ విరమణ పొందారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి, ఉద్యోగ విరమణ పొందుతున్న భీంపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ మోహమ్మద్ కలీంను కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించారు. అనంతరం ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కలీం దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాలలు, శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. ఎలాంటి రిమార్క్‌లు లేకుండా సర్వీసును పూర్తి చేసి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమని అన్నారు. పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 1983వ సంవత్సరంలో మొహమ్మద్ కలీం పోలీసు కానిస్టేబుల్‌గా ఆదిలాబాద్ జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 41 సంవత్సరాల 9 నెలల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి నేడు ఉద్యోగ విరమణ పొందారు. సర్వీసులో భాగంగానే 2011లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2014 సంవత్సరంలో ఏఎస్ఐగా, 2018 సంవత్సరంలో ఎస్సైగా అంచలంచలుగా పదోన్నతి పొంది ప్రస్తుతం భీంపూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా 9 నెలల పాటు విధులను నిర్వర్తించారు. తన సర్వీసులో ఎక్కువ కాలం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లలో విధులను నిర్వర్తించి, శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించారు. అనంతరం కరతాల ధ్వనుల నడుమ వాహనం వరకు వచ్చి సాధారంగా సాగనంపారు.

కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.సురేందర్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్‌రెడ్డి, సీఐ జైనథ్ డి.సాయినాథ్, డీసీఆర్బీ ఇన్స్‌పెక్టర్ గుణవంతురావ్, సీసీ దుర్గం శ్రీనివాస్, సిబ్బంది కవిత జైస్వాల్, గిన్నెల సత్యనారాయణ, అనసూయ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పఠనా సామర్థ్యాన్ని పెంచాలి

- ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థుల్లో పఠనా సామర్థ్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఉపాధ్యాయులను సూచించారు. శుక్రవారం మండలంలోని తాడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్, లైబ్రరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు. గ్రామ శివారులో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో నాటిన వివిధ రకాల మొక్కల పరిశీలించారు. అనంతరం రాజులగూడ ఫంక్షన్ హాల్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని, ఛాయచిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నార్నూర్ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు విద్యా, వైద్యం, తదితర రంగాల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం నార్నూర్‌లో భాగంగా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బీఏఐఎఫ్ సంస్థ సహకారంతో వివిధ అభివృద్ధి కార్యక్రమంలో డిజిటల్ తరగతి గదులు, గ్రంథాలయాలు, వాడి తోటల ప్రాజెక్ట్, సహజ వనరుల నిర్వహణ ఎన్ఆర్ఎం, సోలార్ కార్యక్రమాలు ప్రారంభించారు. ముందుగా తాడిహత్నూర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించి విద్యార్థులతో పాఠాలను చదివించారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సరిగా చదువుతున్నారా లేదా చూడాలని, దగ్గరుండి చదివించి, అర్థం కాని వాటిపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు రోజూ గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలని, తెలియని విషయాలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటేష్ చల్లవార్, జోనల్ హెడ్ కరుణాకర్‌రెడ్డి, స్టేట్ హెడ్ హేమంత్, ఎంపీడీఓ జవహర్‌లాల్, తహసీల్దార్ రాజలింగం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

2కే రన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిర్మల్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు 2కే రన్ నిర్వహించారు. ఈ 2కే రన్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. మహిళల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించే విధంగా అవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ ఈ 2కే రన్ ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జిల్లాలో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బ్యాంకుల ద్వారా మహిళలను అన్ని రంగాల్లో పరిపుష్టం చేయడమే అన్నారు. మహిళా సాధికారితకు బ్యాంకులు అనేక రకాలుగా చేయూతను అందిస్తున్నాయని తెలిపారు. ఆయా పథకాలకు, రుణాలకు అర్హులైన మహిళలందరూ వాటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలకు సంబంధించి ఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై అధికారులు మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో రకాల పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఈ పథకాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకుల సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. వివిధ వర్గాల మహిళలు, ట్రాన్స్‌జెండర్లు బ్యాంకు ఖాతాలు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌గోపాల్, జెడ్పీ సీఈఓ గోవింద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, మెప్మా పీడీ సుభాష్, వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వర్‌గౌడ్, సీడీపీఓ నాగలక్ష్మి, ఎస్బీఐ చీఫ్ మేనేజర్ అశోక్ కుమార్, ఎస్‌హెచ్‌జీల మహిళలు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



2కే రన్‌ను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-దహెగాం



మండలంలోని చిన్నరాసం గ్రామంలో నీటి ఇబ్బందులుపై గురువారం నవతెలంగాణ జిల్లా సంచికలో కన్నీటికష్టాలు శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చౌదరి రాజేశ్ గ్రామ పంచాయతీ వాటర్‌ట్యాంకర్‌తో ఉదయం గ్రామంలో నీటి సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీరు వచ్చేవరకు ప్రతిరోజు వాటర్‌ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన

నవతెలంగాణ-రెబ్బెన



తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ), కాగజ్‌నగర్ రేంజ్ పరిధిలో గల మండలంలోని గంగాపూర్ ప్లాంటేషన్‌లో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అటవీప్రాంతం, ప్లాంటేషన్‌ల మీదుగా వెళ్లేవారు సిగరెట్, బీడీలు, చుట్టలు తాగి నిర్లక్ష్యంగా పడేయవద్దన్నారు. ప్లాంటేషన్‌లు చుట్టు పక్కల పరిసర ప్రాంతాల వారికి స్వచ్ఛమైన గాలిని ఇస్తూ పర్యావరణానికి ఎంతో దోహదం చేస్తున్నాయన్నారు. అడవులు, ప్లాంటేషన్‌లలో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఇందులో ఇన్‌చార్జి ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్, వాచర్ వెంకటేష్, గంగయ్య పాల్గొన్నారు.

ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి సంపత్ తెలిపారు. జిల్లా డీపీఆర్‌ఓ కార్యాలయంలో పనిచేస్తూ పదవి విరమణ పొందిన వసంత కుమార్ దంపతులను జర్నలిస్టులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ పొందుతున్న వసంత కుమార్ విభాగానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు మనం చేసిన సేవ కార్యక్రమాలు తర్వాత జీవితంలో ప్రజలకు గుర్తుండిపోతాయన్నారు. శేష జీవితం ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాక్షించారు. ఇందులో కార్యాలయ సిబ్బంది రమేష్, పాషా, వెంకటేష్, శ్రీనివాస్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసే పదవి విరమణ పొందుతున్న జగ్గారావు దంపతులను జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు ఘనంగా సన్మానించారు. ఇందులో డీసీఆర్‌బీ డీఎస్పీ కరుణాకర్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, ఎంటీఓ ఆర్ఐ అంజన్న, డీపీఓ ఏవో శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సంఘం వైస్ ప్రెసిడెంట్ స్వామి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ డైరెక్టర్‌కు సన్మానం

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన గమినియల్ దంపతులకు జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో జిల్లా విద్యాధికారి యాదయ్యతో పాటు పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు, నాయకులు సునీల్ కుమార్, జిల్లా పరీక్షల సహాయ సంచాలకుడు ఉదయబాబు, ఎఫ్ఏఓ దేవాజి, ఎంఈఓ సుభాష్ పాల్గొన్నారు

రెబ్బెన : ఉద్యోగులకు పదవి విరమణ సహజమని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం బాస్కర్ రెడ్డి అన్నారు శుక్రవారం బెల్లంపల్లి ఏరియా జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న అధికారులు చంద్రశేఖర్, విజయ్ సింగ్‌ను ఏరియా అధికారులతో కలిసి సన్మానించారు. పూల మొక్కలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఓ2జీఎం రాజమల్లు, ఏరియా ఇంజినీర్ రామనాథం, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం



నవతెలంగాణ-దహెగాం

పై చిత్రంలో కనిపిస్తున్న వంతెన మండలంలోని కొంచవెల్లి గ్రామం నుండి భామనగర్ గ్రామ పంచాయతీకి వెళ్లే ప్రధాన రోడ్డుపై నిర్మించి ఉంది. వంతెనపై ఉన్న కాంక్రీటు పూర్తిగా ఊడిపోయి ఇనుప రాడ్లు ఒక్కోటి సుమారు మీటరు పైకి లేచి ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. ప్రతిరోజు పదుల సంఖ్యలో వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. వాహనదారులు కాస్త ఆదమరిచినా రాడ్లు తగిలి కిందపడిపోయే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని ఎలాంటి ప్రమాదం జరుగక ముందే ప్రత్యేక చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

గుణాత్మక విద్యనందించాలి




మాట్లాడుతున్న ఇన్‌చార్జి విద్యాధికారి యాదయ్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెలకువలు నేర్చుకొని, విద్యార్థులందరికీ గుణాత్మక విద్యను అందించాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి యాదయ్య అన్నారు. డీఎస్సీ 2024 నియామక ప్రక్రియ ఎంపికైన ఎస్జీటీలకు జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే ప్రేరణ, నైపుణ్య పెంపు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమర్థవంతమైన తరగతిగది ప్రక్రియలు నిర్వహించాలని, విద్యా ప్రమాణాలు, అభ్యసన ఫలితాలు మీద పూర్తి అవగాహనకు రావాలని సూచించారు. వార్షిక, పాఠ్యాంశ, పీరియడ్ ప్రణాళికలు తప్పనిసరిగా రాయాలన్నారు. నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మదింపు ఏ విధంగా చేస్తామో పూర్తి అవగాహనకు రావాలన్నారు. విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఐసీటీ ఉపకరణాలను, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌ను, డిజిటల్ కంటెంట్‌ను, పాఠ్యపుస్తకాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ప్రతి మూడవ శనివారం ఉపాధ్యాయ, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలచారు. పాఠ్యాంశాలు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అభ్యసన సామర్థ్యాలు సాధించేలా విద్య బోధన చేయాలని ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్, రిసోర్స్ పర్సన్లు శంకర్, రమేష్, వెంకటేష్, చైతన్య, బాలకష్ణ, రంగయ్య, రాజేందర్, మహేందర్, గోవిందరావు, సాయికష్ణ, రెడ్డి పాల్గొన్నారు.

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 6,779 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థుల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, ఫర్నిచర్, ఫ్యాన్లు, వెలుతురు, త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. వైద్య,ఆరోగ్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షా సమయానికి అనుగుణంగా బస్సులు నడిపించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పరీక్ష సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జవాబు పత్రాలను తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే కేంద్రాలకు చేరేలా విస్తత ప్రచారం నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి సెల్‌ఫోన్‌లకు అనుమతి లేదని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిషనర్ ఉదయ్ బాబు, జిల్లా గిరిజన అభివద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా రవాణా అధికారి రామ్ చందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



ఆసిఫాబాద్‌లో

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రామన్ ఎఫెక్ట్ కనుగొన్న దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ మహేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్సుకు సంబంధించిన వివిధ రకాల ప్రాజెక్టులు తయారు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో

స్థానిక జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు మూఢనమ్మకాలు వీడి సైన్స్ పై దష్టి కేంద్రీకరించాలని ప్రధానోపాధ్యాయుడు సుభాష్ విద్యార్థులకు సూచించారు. ఇందులో ఉపాధ్యాయులు హేమంత్ షిండే, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజేపీ పాఠశాలలో

స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో పాఠశాల ప్రిన్సిపాల్ రత్నబాయి మాట్లాడుతూ సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ సైన్స్‌ను ఎంతో ముందుకు తీసుకువెళ్ళిందన్నారు. విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులు రూపొందించడంతో ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రధానం చేశారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకోవాలి

పెంచికల్‌పేట్: ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని చెడ్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రాకేష్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు పలు అంశాలపై ప్రాజెక్టులు నిర్వహించి ప్రదర్శించారు.. ఇందులో ఉపాధ్యాయులు సునీత, సంతోష్‌కుమార్, చాంద్‌పాషా, రాజకమలాకర్ రెడ్డి, శిల్పా, స్వప్న, అశ్విని, సునీత పాల్గొన్నారు.

కెరమెరి: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఝరి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గేడం భరత్ రావు విద్యార్థులకు మానవ శరీరంలోని వివిధ భాగాలు, అవయవాల పనితీరు, జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

కౌటాల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మండల విద్యాధికారి గౌడ హనుమంతు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌లను పరిశీలించారు. ఈ సందరర్భంగా మాట్లాడుతూ సరిసీవీ రామన్ ఎన్నో ఆవిష్కరణలు చేసి మన దేశానికి గొప్ప పేరు తీసుకువచ్చారన్నారు. విద్యార్థులు మహాత్ముల అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మమత మహేశ్వర్ పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్‌లో



కెరమెరిలో..



కౌటాలలో..

రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లా ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సెమినార్‌లో జిల్లా నుండి జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్‌తో పాటు, ఉపాధ్యాయుని జ్యోతి హాజరయ్యారు. వీరు ప్రవేశపెట్టిన ఆర్టికల్స్ రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరగడానికి విద్యార్థుల్లో పెంచాల్సిన సామర్థ్యాలు, సమస్యను గుర్తించడం, సమస్యని పరిష్కరించడం, తార్కిక ఆలోచనల నైపుణ్యాలకు అభివద్ధి చేయవలసిన అవసరం గురించి దానిలో మొబైల్ సైన్స్ ల్యాబ్ యొక్క ప్రాముఖ్యతను గురించి నివేదిక సమర్పించారు. మరో జిల్లా ఉపాధ్యాయురాలు జ్యోతి ఉన్నత పాఠశాల బోధనలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధా పై నివేదిక సమర్పించారు. జిల్లా ఉపాధ్యాయులు సమర్పించిన నివేదిక రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్ డైరెక్టర్ నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా నుండి తెచ్చిన ఆర్టికల్స్ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యూరీ మెంబర్స్‌గా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్‌కు చెందిన ప్రొఫెసర్లు ఆనంద్, సతీష్ వ్యవహరించగా, ఈ కార్యక్రమానికి వీక్షించడానికి అధికారికంగా మామిడాల తిరుపతయ్య, వడ్లూరి రాజేష్, దుర్గాప్రసాద్, దెబ్బటీ లక్ష్మి ప్రసన్న హాజరయ్యారు.



ప్రశంసా పత్రం అందుకుంటున్న ఉపాధ్యాయుడు

శ్యామ్‌నాయక్ వ్యాఖ్యలపై మూకుమ్మడి ఖండన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్యాం నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలను మూకుమ్మడిగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు పునరుద్ఘాటించాయి. పార్టీ కార్యాలయ ఆవరణలో వాంకిడి, రెబ్బెన, తిర్యాని, ఆసిఫాబాద్, కెరమెరి మండలాల అధ్యక్షులు, పార్టీ జిల్లా నాయకులతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను ఉత్సాహపరిచేలా నాయకులు ఉండాలి కానీ నిరుత్సాహపరిచేలా ఉండకూడదని చురకలు అంటించారు. పార్టీ అధ్యక్షునితో పాటు నలుగురిపై అట్రాసిటీ కేసు నమోదు చేయడం సరైన విధానం కాదన్నారు. త్వరలోనే నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించి కార్యచరణ ప్రకటిస్తామన్నారు. పార్టీకి నష్టం చేసేలా ఎవరు వ్యవహరించిన క్షమించే ప్రసక్తిలేదని హెచ్చరించారు. గత ఎన్నికల్లో ఓటమికి సైతం ఆయన వ్యవహార శైలి కారణమన్నారు. ఆయన పార్టీకి, డీసీసీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులో జిల్లా నాయకులు వసంతరావు, అనిల్‌గౌడ్, ఆయా మండలాల అధ్యక్షులు చరణ్, కుసుంబరావు, మాజీ ఎంపీపీ బాలేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, నాయకులు దీపక్ ముండే, సాయి, మాజీ ఎంపీటీసీ రవీందర్, బీసీ సంఘం రైతు అధ్యక్షుడు మారుతి పటేల్, జిల్లా నాయకులు చిట్ల నారాయణ, బాబురావు పాల్గొన్నారు.

ఖైరిగూడ ఓసీ నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-రెబ్బెన

అటవీ శాఖ అనుమతులతో ఖైరిగూడ ఓసీ పనులను శుక్రవారం సింగరేణి అటవీ శాఖ సలహాదారు మోహన్ పరిగన్ జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఖైరిగూడ ఓసీ డీ 1, డీ 2 , డీ3 డంపులను, వాటిపై నాటిన మొక్కలు, ఎదిగిన వక్షాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటవీ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారి వెంట పీఓ మచ్చగిరి నరేందర్, ఎస్ఓ2 జీఎం రాజమల్లు, బీపీఏ ఓసీ2 మేనేజర్ మహేష్ కుమార్, ఎస్టేట్ అధికారులు, ఆర్‌జీ 3 అధికారులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అదనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు కారణం అవుతు, నిబంధనకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను రాష్ట్ర వ్యాపితంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థలో విద్యార్థి యోగ నందిని ఆత్మహత్య చేసుకొని చనిపోయిందని, ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎదుట ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇందులో జిల్లా ఉపాధ్యక్షుడు లెనిన్, పట్టణ నాయకులు పులి సుశాంత్, కర్రే అరుణ్ కుమార్, రవికాంత్ పాల్గొన్నారు.

ఘనంగా పులాజీ బాబా ధ్యాన కేంద్రం వార్షికోత్సవం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని గుండిలో గల పులాజీ బాబా ధ్యాన కేంద్ర 11వ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ జాబరి రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకుంటూ సమాజంలో ఆదర్శవంతంగా జీవించాలని కోరారు. ఇందులో బాబా కుమారులు కేశవ్‌రావు, పూలజీబాబా భక్తులు, గుండి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మొండి బకాయిలు రికవరీ చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ

నవతెలంగాణ-రెబ్బెన

మొండి బకాయిల రికవరీ వంద శాతం పూర్తి చేయాలని డీఆర్‌డీఓ అన్నారు. స్త్రీ నిధి రికవరీ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మండలంలోని ఏడెవెల్లి, కొండపల్లి, ఇందిరానగర్ గ్రామా సంఘం సభ్యులను కలిసి మాట్లాడారు. తీసుకున్న ఋణాలు ప్రతినెలా క్రమం తప్పకుండా కట్టాలన్నారు. స్త్రీ నిధి పేదల పెన్నిదని, ఋణాలు తీసుకోవడం క్రమం తప్పకుండా వాయిదా ప్రకారం కట్టేయాలని సూచించారు. స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు రుణాలు తీసుకుని ప్రమాదశాత్తు, ఆరోగ్యం బాగాలేక సభ్యురాలు చనిపోతే వారికిలోను మాఫీ, ప్రమాద బీమా రూపంలో ఇన్సూరెన్స్ లభిస్తుందన్నారు. ఈ నెల 25 మొండి బకాయిలను వందశాతం రికవరీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ డ్రైవ్‌లో ఏపీఎం వెంకటరమణ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ రాంపల్లి శ్రీనివాస్, సీసీలు కాశయ్య, తిరుపతి, హన్మంతరావు పాల్గొన్నారు.

ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తిరుమల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్‌లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్, ట్రస్ట్ కమిటీ సభ్యులు సామల రవి, మని, బండ మల్లికార్జున్, రాజు యాదవ్, బండ సునీల్ కుమార్, అయతీ సుమంత్, కుర్ర నరేష్, కచ్చా అరుణ్ సింగ్, కూరపాటి శివమణి, కౌశిక్‌రెడ్డి, అనుముల ఉశన్న, సుధాకర్, విజయ్ పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం



నవతెలంగాణ-మందమర్రి

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని మందమర్రి ఏరియా జీఎం జి దేవేందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఎల్లందు క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీఎం దేవేందర్ హాజరయ్యారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో అసిస్టెంట్ సూపరిండెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ముప్పిరి మధుసూదన్ రావు ఫిబ్రవరి నెల ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి ఏరియా ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కార్యాలయ డిపార్ట్మెంట్ల హెచ్‌ఓడిలు, కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పేదరాలికి ఇల్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని బాదంపల్లి గ్రామానికి చెందిన పేద మహిళ గూడెపు లక్ష్మికి ప్రభుత్వం, అధికారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీపీఐ(ఎం) మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, అంబటి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం గ్రామానికెళ్లి గూడెపు లక్ష్మి ఇంటిని పరిశీలించారు. రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఆమెకు ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయకపోవడం దారుణం అన్నారు. ప్రస్తుతం ఆమె ఓ గుడిసెలో కవర్ కప్పుకొని నివసిస్తుందన్నారు. గ్రామంలో ఎంతోమందికి ధనిక వారికి ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చి ఈ కడు పేద ర్యాలీకి ఇల్లు మంజూరు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి సర్వే నిర్వహించి ఆ పేదరాలికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

వేలాలలో పారిశుధ్య పనులు



నవతెలంగాణ-జైపూర్

మహా శివరాత్రి మొదలు మూడు రోజుల పాటు కొనసాగిన వేలాల జాతర ప్రశాంతంగా ముగియడంతో గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విద్యాసాగర్‌తో కలిసి మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు ఆధ్వర్యంలో పారిశుధ్య పనుల నిర్వాహణలో నిమగ్నమయ్యారు. గోదావరి నదీ తీరంతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలో సందర్శకులు వదిలివెళ్లిన వ్యర్థాలను తొలగించే పనిలో ఉన్నారు. మురికి నీరు నిల్వకుండా శుభ్రం చేస్తూ దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్మికులతో పాటు అదనంగా కార్మికులను పనుల నిర్వాహణలో వినియోగిస్తున్నట్లు తెలిపారు. వారం పది రోజులు శ్రమిస్తే తప్పా గ్రామ పంచాయతీ యదాస్థితికి చేరుకోదని పేర్కొన్నారు. వార్డుల వారిగా పారిశుధ్య పనులు పూర్తి చేయడం జరుగుతుందని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విద్యాసాగర్ తెలిపారు.

కార్మిక నాయకుడు రాజన్నకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-కాసిపేట



మందమర్రి ఏరియాలోని కాసిపేట గనిలో 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ పొందిన కాసిపేట-1 గని మెకానికల్ ఫోర్ మెన్, కార్మిక నాయకుడు వొడ్నాల రాజన్నను శుక్రవారం యాజమాన్యం, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలు కాసిపేట గనిలో పిట్టర్, మెకానికల్ ఫోర్ మెన్‌గా పని చేసి టీబీజీకేఎస్ గని పిట్ సెక్రెటరీగా, గుర్తింపు సంఘంలో ఏరియా కార్యదర్శి గా, వర్క్ మెన్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేసి అందరి మన్ననలు పొందారన్నారు. ఒడ్నాల రాజన్నకు ఘనంగా పూల మాలలు శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హాజరై ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భూ శంకరయ్య, ఏఐటీయూసీ నాయకులు దాగం మల్లేష్, బియ్యల వెంకట స్వామి, మీనుగు లక్ష్మీ నారాయణ, టీబీజీజేకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మెడిపెల్లి సంపత్, నాయకులు జె రవీందర్, ఐఎన్టీయూసీ కేంద్ర ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్, కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, రవీందర్, కన్నయ్య, రాజన్న, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు కనుకుల తిరుపతి, కృష్ణ, బాబు, బానోత్ తిరుపతి, సీఐటీయూ నాయకులు వెంకట స్వామి, దెబ్బడి తిరుపతి, ఉద్యోగ సంఘాలు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అట్టెపల్లి శ్రీనివాస్, నాయకులు సిద్ధం తిరుపతి, అగ్గి సత్తయ్య, ఉష్కామల్ల గోపాల్, బాపు, రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ వేముల కృష్ణ పాల్గొన్నారు.

టైగర్ జోన్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ఇందన్‌పల్లి ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు

నవతెలంగాణ-జన్నారం

కవ్వాల్ టైగర్ జోన్ అటవీశాఖ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఇంధనపెల్లి అటవీశాఖ రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లను, పట్టుకుంటున్నప్పటికీ, అదేమీ పట్టించుకోకుండా కొంతమంది అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా అడవిలో నుంచి ఇసుకను తరలిస్తున్నారు. వారిపై అటవీ అంశాలను ఉపయోగించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు. రాత్రి వేళలో ఇసుక తలిస్తున్నారననే సమాచారం మేరకు రాత్రి వేళల్లో అడవులలో సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. కేవలం ఇంటి నిర్మాణాలు, ప్రభుత్వ అవసరాల మేరకు మాత్రమే ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక రవాణాకు అనుమతి ఉన్నదని, వాటికి కాకుండా మిగిలిన వాటికి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే ట్రాక్టర్లను జప్తు చేస్తామని, అలాగే అక్రమ కలప రవాణా, స్మగ్లింగ్, కలపను ఇంటి వద్ద నిల్వ చేయడం వంటివి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. 1967 అటవీ సంరక్షణ చట్టం అలాగే 1972 వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం ఇంధనపెల్లి రేంజ్ పరిధిలో ఆంక్షలు అతిక్రమించిన వారికి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి అటవీశాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

మహిళలకు ఆటల పోటీలు

నవతెలంగాణ-మందమర్రి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మార్చి 4వ తేదీ ఉదయం సీఈఆర్ క్లబ్‌లో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏరియాలోని ఉద్యోగుల కుటుంబ సభ్యుల మహిళలు, మహిళా ఉద్యోగులు, పరిసర గ్రామాల మహిళలు పాల్గొనాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న సీఈఆర్ క్లబ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, గెలుపొందిన వారికి మొదటి 3 బహుమతులతో పాటు కన్సోలేషన్ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందిస్తారని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ తెలిపారు.

పరిమితికి మించి బొగ్గు రవాణా

- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు, ప్రజలు బలి



మందమర్రి పట్టణంలో అధిక లోడ్‌తో వెళ్తున్న లారీ

నవతెలంగాణ-మందమర్రి

పరిమితికి మించి బొగ్గు రవాణా చేస్తున్నా అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యానికి కార్మికులు ప్రజలు బలవ్వాలా అని కార్మికులు, పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏరియాలోని లారీల యజమానులు పరిమితికి మించి బొగ్గు రవాణా చేయడమే కాకుండా టార్పాలిన్ లేకుండా కనీస నిబంధనలు పాటించకుండా బొగ్గు రవాణా చేస్తున్నా కూడా అధికారులు చోద్యం చూస్తున్నారు. మందమర్రి నుండి రామకృష్ణాపూర్, శ్రీరాంపూర్, గోదావరిఖనికి సింగరేణి కార్మికులు, విద్యార్థులు ప్రజలు నిత్యం ప్రయాణం చేస్తున్నారు. బొగ్గును సరఫరా చేయడానికి టిప్పర్లు సైతం ఇదే రోడ్లపై నడుపుతున్నారు. బొగ్గును తరలించే క్రమంలో లారీలలో ఓవర్ లోడ్‌తో టార్పాలిన్ కప్పకుండా నడుపుతున్నారని, టార్పాలిన్ లేకపోవడంతో వెనుక వచ్చే వాహన దారుల కళ్ళలో బొగ్గు రేణువులు పడటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. టార్పాలిన్ లేకుండా ఓవర్ లోడ్‌తో ప్రయాణించడం స్పీడ్ బ్రేకర్ల వద్ద పాలచెట్టు మూల మలుపు వద్ద రోజూ రాత్రి పూట బొగ్గు పెళ్లలు కిందపడి ఉంటున్నాయి. అటుగా వెళ్లే ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది. గతంలో ప్రమాదాలు జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, ప్రమాదం జరిగినప్పుడు తూతూ మంత్రంగా హడావిడి చేసి వదిలేస్తున్నారే కానీ శాశ్వత పరిష్కారం చూపించడంలో విఫలం అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత సింగరేణి అధికారులు, పోలీసులు ఇప్పటికైనా స్పందించి సమస్యపై దృష్టి సారించి టార్పాలిన్ లేకుండా మితి మీరిన వేగంతో ప్రయాణించే టిప్పర్ల యాజమాన్యంపై కఠినంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కార్మికులు వ్యాపారస్తులు కోరుతున్నారు.

డ్రోన్ వినియోగంతో పిచికారి చేయాలి

- చెన్నూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రసాద్



కాజిపల్లిలో డ్రోన్ సాయంతో మందు పిచికారిని పరిశీలిస్తున్న ఏడీఏ ప్రసాద్

నవతెలంగాణ-జైపూర్

పంటల సాగులో చీడపీడల నివారణ కోసం డ్రోన్ వినియోగించి పిచికారి చేయడం ద్వార సమర్ధవంతంగా పని చేస్తుందని చెన్నూర్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రసాద్ సూచించారు. భీమారం వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్‌తో కలిసి శుక్రవారం కాజిపల్లి, దాంపూర్ శివారు పంట పొలాలను సంధర్శించారు. వరి పైరులో గుర్తించిన కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా వరి పైరును ఆకు ముడుత పురుగు ఆశించినట్లు తెలిపిన ఆయన నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. కార్టప్ హైడ్రోక్లోరైడ్ 75 శాతం, ఎస్‌జీ 200 గ్రాములు, క్లోరన్ట్రనీప్రోలు 18.5 శాతం ఎస్సీ 60 మీలీ, లాంబ్డాసైహలోత్రిన్ ప్లస్ క్లోరన్ట్రిప్రోలు 100 మీలీ వీటిలో ఏదైనా 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయడం ద్వార కాండం తొలుచు పురుగు, ఆకు ముడుత పురుగు నివారణ అవుతుందని అన్నారు. అదేవిధంగా మామిడి తోటలను సంధర్శించిన ఆయన మామిడిలో తేనె మంచు పరుగు, అంత్రకోనోస్ గుర్తించినట్లు తెలిపారు. వీటి నివారణకు లాటీఫెన్ ప్రైడ్-2 ఎంఎల్, కార్బెండిసం ప్లస్ మంకోజెబ్-2 గ్రాములు పిచికారి చేయడం ద్వార మంచి ఫలితం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కాజిపల్లి, దాంపూర్ శివారు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా టైలర్స్ డే

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి మార్కెట్లోని హనుమాన్ ఆలయ ఆవరణలో మేరు కులస్తులు శుక్రవారం ఘనంగా టైలర్స్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్, ప్రధాన కార్యదర్శి మంద తిరుమలరెడ్డి, గంప ఆంజనేయులు హాజరయ్యారు. మేరు సంఘం నాయకులు ముఖ్య అతిథులు కలిసి మేరు కుల దైవం శంకర దాసమయ్య చిత్రపటానికి పూలమాలవేసి కేకు కట్ చేశారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ మేరు కులస్తులు ఉపాధి కోసం పనిముట్ల కోసం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు. మంద తిరుమలరెడ్డి మాట్లాడుతూ జీవితంలో మనిషి వేసుకునే దుస్తులను అందంగా చిత్రీకరించడంలో మేరుకులస్తులది ప్రధాన పాత్ర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేర సంఘం పట్టణ అధ్యక్షులు రాయబారపు వెంకన్న, గౌరవ అధ్యక్షులు రాయబారపు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రవీందర్, పట్టణ ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్, గట్ల సారంగపాణి, కోశాధికారి సూర్యనారాయణ, కర్నె వెంకన్న, గంగాధర్, లక్ష్మణ్, రవి, సుజిత్ పాల్గొన్నారు.



మందమర్రిలో..

బెల్లంపల్లిలో

తాండూర్ : కుట్టుమిషన్ యంత్రాన్ని కనిపెట్టి ప్రజలు సౌకర్యవంతమైన జీవనాన్ని సాగించేదుకు కృషి చేసిన 'విలియం హో' జయంతి పుర స్కరించుకొని శుక్రవారం టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ టైలర్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గెల్లీ రాజలింగు యాదవ్ ఆధ్వర్యంలో పలువురు దర్జీలు 'విలియమ్స్ హో' చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు దర్జీలు భోగ రాములు, ఉయ్యాల సత్యనారాయణ, ముప్పిడి రమేష్, మలిశెట్టి సత్యనారాయణ, గట్ల శంకర్, మేతరి చంద్రయ్య, దాసరి సుదర్శన్, మడిశెట్టి శ్రీనివాస్, కీర్తి రాజు, నోముల రాజు పాల్గొన్నారు.

ఏరియాలో 95 శాతం బొగ్గు ఉత్పత్తి



నవతెలంగాణ-మందమర్రి

ఏరియాలో 95శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫిబ్రవరి నెలలో ఏరియా ఉత్పత్తి ఉత్పాదకత సంక్షేమ కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ భూ గర్భ గనుల్లో కెకె-5 95 శాతం, కాసిపేట-1 63శాతం, కాసిపేట-2 75శాతం, శాంతిఖని 28 శాతంతో భూ గర్భ గనుల్లో 73 శాతం, ఉపరితల గనుల్లో కెకె ఓసీ 71 శాతం మొత్తం 103 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. భూ గర్భ, ఉపరితల గనుల్లో ఏరియా మొత్తంగా 95 శాతం ఉత్పత్తి జరిగినట్లు, వార్షికంగా ఫిబ్రవరి వరకు 3206000 టన్నులు కాగా 2452820 టన్నుల ఉత్పత్తితో ఏరియా 77 శాతం సాధించినట్లు తెలిపారు. మ్యాన్ పవర్, మెషినరీస్ ఎక్విప్మెంట్ ఉపయోగించుకుని రోజూ వారి ప్రణాళికతో ఓబీ ఇంక్రీస్ చేసి వార్షిక లక్ష్యం 100శాతం పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. అధికారులు ఉద్యోగులు కాంట్రాక్టర్లు అందరూ రక్షణ తో కూడిన ఉత్పత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, డీజీఎం ఐఈడి రాజన్న, సివిల్ ఎస్ఈ రాము, ఇన్‌చార్జి పర్సనల్ మేనేజర్ మైత్రేయ బందు, డీవైపీఎం ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ సంఘ భవనంలో ఆ సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యుల ఆమోదంతో పలు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. టీఎన్‌జీఓ హౌసింగ్ సొసైటీ ఫేజ్-1 అండ్-2 లో గల అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్స్ నిర్మించాలని అవసరమైన చోట కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి ఫేస్-2లో ఉన్న 11 కేవీ టవర్ వైర్లు తొలగించి, ఫేస్-3లో గల టవర్‌ను తొలగించి వేరే చోట నిర్మాణం చేయడంతో పాటు అర్హులైన వారికి ప్లాట్లు వచ్చి పొజిషన్ రాని వారికి ఫేజ్-3 కోర్టు కేసులు క్లియర్ కాగానే ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానాలు చేసినట్లు సభ్యులు తెలిపారు. సర్వ సభ్య సమావేశంలో కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఎస్ మొండయ్య, భూముల రామ్మోహన్, రాజమౌళి పాల్గొన్నారు.

కవ్వాల్ బర్డ్ ఫెస్టివల్‌పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



లక్షెట్టిపేట రేంజి పరిధిలోని వెంకట్రావుపేట చెరువు వద్ద బర్డ్స్ ఎక్స్‌పర్ట్ అధికారులు, లక్షెట్టిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి సుభాష్ ఆధ్వర్యంలో స్థానిక వైష్ణవి ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల పక్షులను తిలకించారు. అనంతరం ప్రకృతి అందాన్ని, కవ్వాల్ పరిసర అటవీ ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆకుల కిరణ్ కుమార్, ఎఫ్‌బీఓ సత్తయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



మందమర్రిలో..

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఫిబ్రవరి 28న జాతీయ వైజ్ఞానిక దినోత్సవ వేడుకల్లో భాగంగా వైజ్ఞానిక మేళా, పోస్టర్ ప్రదర్శన, సైన్స్ రంగోళి పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైజ్ఞానిక మేళా, రంగోళి అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం స్వదేశీ పరిజ్ఞాన ప్రాముఖ్యతను, పర్యావరణంపై వైజ్ఞానిక అభివృద్ధి ప్రభావం, దేశాభివృద్ధిలో వైజ్ఞానిక శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ నిత్య జీవితంలో వైజ్ఞానిక శాస్త్రాన్ని అన్వయిస్తూ వినూత్నంగా ఆలోచించాలని, నూతన పరిశోధనల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్‌తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్, గణేష్, స్వప్న రాణి, సుష్మా మాధురి, మహేశ్వరి పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో

లక్షెట్టిపేట : పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు, సైన్స్ సంబంధించిన విభాగంలో జీవ శాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్ర రంగాలలో వివిధ రకాల మోడల్ తయారు చేసి ప్రదర్శించారు. వీటిలో నాసా ప్రాజెక్టు, ఇస్రో ప్రాజెక్టు, చంద్రయాన్-3, రహదారి భద్రతలు, వ్యవసాయం, వాతావరణ కాలుష్యం, కోతులను బెదిరించే ఉపయోగించే మంకీ గన్స్ తయారు చేసి ప్రదర్శించారు. సైన్స్ ఎకో ప్రదర్శనను ఏజీఎం అరవిందరెడ్డి ప్రారంభించి, విద్యార్థులు తయారుచేసిన మోడల్స్ చూసి, వారిని అడిగి తెలుసుకుని అభినందించారు.. వీరితో పాటు పాఠశాల ప్రిన్సిపల్ ఎం అశ్విని, విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలను చూసి అభినందించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ వి. శ్రీనివాస్, ప్రైమరీ ఇన్‌చార్జ్ శైలజ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ శిరీష పాల్గొన్నారు.

జన్నారం : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పొనకల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు చేసిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సందర్శకులకు వారు చేసిన పలు కత్యాలను వివరించారు. అనంతరం సీవీరామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. విద్యార్థులకు చిన్నతనం నుంచి సైన్స్‌పై మక్కువ పెంచాలని ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులకు చూపించారు. ఉపాధ్యాయులు నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమంలో చైర్-పర్సన్ రేణుకా, హెచ్ఎం కె రాజేశం, ఉపాధ్యాయులు శ్రీకాంత్, వనిత, సుజాత, దీవెన, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జన్నారంలో..



లక్షెట్టిపేటలో..

విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన అవసరం

విద్యార్థులు చిన్నప్పటి నుంచి సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ స్వప్న అన్నారు. డాక్టర్ సీవీ రామన్ ఎఫెక్ట్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలన్నారు. అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామటెంకి శ్రీనివాస్, సీహెచ్. లక్ష్మయ్య, అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, వనిత, గీత పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆర్బీఐ వారి ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పొదుపుల గురించి, సైబర్ ఆర్థిక నేరాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రఘు గణపతి, చంద్రకాంత్, నరేష్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ అజయ్, అనికేత్, వినోద్ విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక, సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-ఉట్నూర్

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పొదుపు, ఆర్థిక, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృష్ణ అశ్విన్ కుమార్ మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు ఆర్థిక, సైబర్ నేరగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. రాత్రి పగలు సమయంలో మీకు కంపెనీ నుంచి కొన్ని ఆఫర్లు వచ్చాయని, ముందుగా మీరు కొన్ని డబ్బులు కట్టాలని అంటే ఎవరు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మణ్, అధ్యాపకులు శ్రీలత, గణేష్, తిరుపతి, సుజాత, సవీన్, శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మెరుగైన విద్యాబోధన అందించి, విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిద్దేందుకు కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వివిధ అంశాలలో శిక్షణ ఇస్తున్నామని డీఈఓ ప్రణీత తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా బోధన చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. శుక్రవారం పట్టణంలోని తిర్పెల్లి హిందీ హైస్కూల్‌లో ఇటీవల డీఎస్సీలో కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలుగు భాష, బోధనా లక్ష్యాలు, పాఠ్య పుస్తకాలు, ప్రత్యేకతలు, పాఠం, అమరిక, భాషా సామర్థ్యాలు, అభ్యాసన ఫలితాలు, భాష బోధన వ్యూహాలు, బోధనా ప్రణాళికలు, మదింపు, మూల్యాంకనం, మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన, భాషా బోధన వనరులు, సాంకేతిక వినియోగం అంశాలపై ట్రైనర్లు టీచర్లకు విస్తృతంగా అవగాహన కల్పించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి సుజాత్‌ఖాన్ పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా చూడాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పవిత్ర రంజాన్ మాసం నెల ఆరంభం కావడంతో మైనార్టీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ యంత్రాంగం పూర్తి చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు కోరారు. శుక్రవారం కమిషనర్ సీవీఎన్ రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మైనార్టీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి వార్డుల్లో మురుగు దుర్గంధం రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి మసీద్ వద్ద ప్రార్థనలు చేసే సమయంలో దోమల బెడదా లేకుండా చూడాలని కోరారు. నెల ఆరంభం సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అశోక్ స్వామి, సాజిదొద్దీన్, కోవ రవి, కొండ గణేష్, ధమ్మాపాల్, సలీం, హైమద్ భాయ్, శంకర్, వినోద్ పాల్గొన్నారు.

కుభీర్ : రంజాన్ పండుగ నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల ముస్లింలు పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని భైంసా రూరల్ సీఐ నైలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ముస్లింలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా నెల రోజుల పాటు కఠోర ఉపవాసలు ఉండి రంజాన్ పండగను జరుపుకుంటారని అన్నారు. దీంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది, ముస్లింలు మత పెద్దలు పాల్గొన్నారు.

వాహనదారులు అన్ని పత్రాలను కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

వాహనదారులు బండి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అన్ని పత్రాలను కలిగి ఉండాలని ఎంవీఐ మోహన్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. రోడ్ ట్యాక్స్ పత్రాలు, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలపై కేసులను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ఆర్సీ బుక్ కలిగి ఉండాలని, రోడ్డు టాక్సులను సకాలంలో చెల్లించాలన్నారు. లేని యెడల వాహనదారుల పై కేసులు నమోదుతో పాటు అపరాధ రుసుము వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

పౌరశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఉపన్యాసం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్‌లో పౌరశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అతిక్ బేగం హజరయ్యారు. ఇందులో భాగంగా విశ్రాంత పౌరశాస్త్ర సహాయ అధ్యాపకురాలు సుజాత ప్రాథమిక విధులు అనే అంశం మీద విద్యార్థులు వాటి ప్రాముఖ్యతను వివరించారు. వాటి ఉపయోగం గురించి, వివరిస్తూ పౌరశాస్త్రం గురించి తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రఘుగణపతి, అర్థ శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్, ముబారక్, స్వామి, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణార్థమే కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-దస్తురాబాద్

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, అన్ని రకాల ధృవపత్రాలు కలిగి ఉండాలని జిల్లా ఏఎస్పీ రాజేష్ మీనా అన్నారు. శుక్రవారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో ఖానాపూర్ సీఐ, 4 ఎస్సై లు, పోలీసుల సిబ్బంది కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి క్షుణంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 40 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 సరైన ధృవపత్రాలు లేనందున పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ వాహనదారులు అన్ని రకాల ధృవపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు దూరంగా ఉండి ప్రశాంత జీవనం కొనసాగాలని కోరారు. ఎవరికైనా సమస్యలు ఉంటే తమకు ఫిర్యాదు చేయాలనీ సూచించారు. నిభందలకు విరుద్ధంగా ఉన్న వావాహనాలకు జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో సర్కిల్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



వీడియో కన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, వివిధ శాఖల అధికారులు

నవతెలంగాణ-నిర్మల్

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ జిల్లాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులందరికీ శిక్షణ కల్పించాలన్నారు. జిల్లాల వారీగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల సంఖ్య, పరీక్షా కేంద్రాల సంఖ్య, పరీక్షల నిర్వహణలో పాల్గొనబోయే సిబ్బంది, ఇతర వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అన్ని సందర్భాలలో పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలోని జిరాక్స్ దుకాణాలను మూసివేసి, 144 సెక్షన్‌ను అమలు పరచాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ రుసుంలో 25 శాతం రాయితీని కల్పించినట్లు తెలిపారు. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ గడువు ముగుస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో సమీక్షిస్తూ, జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6,571 మంది ప్రథమ సంవత్సర, 6,562 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13,133 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. మార్చి 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డీఈఓ పి.రామారావు, డీపీఓ శ్రీనివాస్, డీఎం ఆర్టీసీ ప్రతిమారెడ్డి, డీఎంహెచ్ఓ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్‌గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ క్షేత్ర సందర్శన



నవతెలంగాణ-పెంబి

మండల కేంద్రంలోని పాకాల రామచందర్ ఆయిల్ ఫామ్ క్షేత్రాన్ని శుక్రవారం ఫ్రీ యూనికాన్ కంపెనీ ఏరియా మేనేజర్ మనోజ్, ఫీల్డ్ ఆఫీసర్ దినేష్ సందర్శించారు. దీంట్లో భాగంగా ఆయిల్ ఫామ్ తోట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మెలకువలను వివరించారు. సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్లనే వాటి ఎదుగుదల కనించిందని అన్నారు. రైతు కృషిని కొనియాడారు. అనంతరం పలు సూచనలు చేశారు. చెట్టుకి రెండు వరుసల ఆకులను తొలగించాలన్నారు. మొక్క వయసు 30 నెలలు వచ్చేవరకు వచ్చిన పూతను తీసివేయాలని తెలిపారు. కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకొసారి యూరియా, భాస్వరం, ఫొటోస్ ఎరువులను క్రమం తప్పకుండా అడుగుల దూరంలో వేయాలన్నారు. ఎరువులు వేసిన వారం రోజుల తర్వాత మెగ్నీషియం, బోరాన్ సూక్ష్మ పోషకాలను అందించాలన్నారు.

ఆలయంలో చోరీ.. కేసు నమోదు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ఓ ఆలయంలో చోరీ జరిగిన ఘటన వెలుగుచూసింది. వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చించర్‌వాడలోని మారెమ్మ ఆలయానికి ఎప్పటిలాగే గురువారం రాత్రి పంతులు తాళం వేసి ఇంటికెళ్లారు. శుక్రవారం ఉదయం గుడి తెరిచి చూసేసరికి గర్భగుడి తాళం పగలగొట్టి ఉండటాన్ని గమనించారు. అమ్మవారి మెడలో మూడు గ్రాముల రెండు బంగారు పుస్తెలు, తులం వెండి, ముక్కు పుడుక, హుండీలో రూ.20 వేల నగదు వరకు దోచుకెళ్లినట్టు పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్టు తెలిపారు.

వినియోగదారుల హక్కుల సంస్థ అధ్యక్షుడి నియామకం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

వినియోగదారుల హక్కుల సంస్థ ప్రస్తుతం ఉన్న జిల్లా అధ్యక్షుడు దుమ్మటి కిరణ్ కుమార్ పదోన్నతి పొంది రాష్ట్ర కమిటీలో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో నూతన జిల్లా అధ్యక్షునిగా షేక్ ఇర్ఫాన్‌ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మేస్త్రి భవన్‌లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయనతో పాటు 40 మంది జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా వారు నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి వినియోగదారుడు తనకున్న హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండి మార్కెట్‌లో కొనుగోలు విషయంలో ఎటువంటి అవకతవకలు కనిపించినా ప్రశ్నించే విధంగా మార్చాలని, కమిటీ సభ్యులకు సూచనలు చేశారు. కొనుగోలు విషయంలో ఎక్కడైనా సరే వినియోగదారులు మోసపోతే సలహాలు సూచనలుకు స్థానికంగా ఉన్న తమ సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షుడు ఇర్ఫాన్ మాట్లాడుతూ జిల్లాలో కమిటీనీ మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు. అలాగే వినియోగదారుల హక్కులను కాపాడేందుకు అవగాహన పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి సూచనలు జిల్లా వినియోగదారులకు ఎప్పటికప్పుడు చేరవేస్తానని తెలిపారు. అంతకుముందు అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.శివకుమార్, ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్ కుమార్, కార్యదర్శులు ఆర్.రాజేష్, జాయింట్ సెక్రటరీ యు.ప్రభాకర్, ఈ.వినోద్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.



శేషా జీవితం ఆయురారోగ్యాలతో గడపాలి



నవతెలంగాణ-నేరడిగొండ

ఉద్యోగ విరమణ తరువాత శేషా జీవితం కుటుంబ సభ్యుల మధ్య ఆయురారోగ్యాలతో గడపాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందుతున్న కుంట మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు కుంట మోహన్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన జీవితంలో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన కూడా విద్యార్థులకు ఎల్లప్పుడూ మంచి సందేశాలు అందజేసి, వారి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు రాథోడ్ సురేందర్, అభిరాంరెడ్డి ఉన్నారు.

నువ్వు పంట క్షేత్ర సందర్శన



నువ్వు పంటను పరిశీలిస్తున్న ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, రైతులు

నవతెలంగాణ-పెంబి

నూనె గింజల సాగు ప్రోత్సహించడంలో భాగంగా భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్ర నగర్ హైదరాబాద్ సహకారంతో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో పెంబి మండలం కొలంగూడలోని షెడ్యూల్ తెగ రైతులకు జనవరిలో నువ్వు విత్తనాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం మొలక దశలో ఉన్న నువ్వు పంటలను ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ సందర్శించి, నువ్వు పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు తెలియజేశారు. నేల ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు చేపట్టల్సిన యాజమాన్య పద్ధతులు, పంట దిగుబడి పెంచే పద్ధతులను వివరించారు. రైతులు మారుతున్న పరిస్థితులకు ఎప్పటికప్పుడు పంటల సాగు విధానంలో మెళకువలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ విధానంలో ఎరువులు, పురుగుమందులు తయారీ నేర్చుకోవాలని తెలియజేశారు. అలాగే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇచ్చే పంటలు పండిచాలన్నారు. ముఖ్యంగా నువ్వు పంటసాగు, చేసి విలువ జోడింపు చేయడం వల్ల అధిక ఆదాయం పొందడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మ్యాక్స్ చైర్మెన్ సల్లా రామేశ్వర్‌రెడ్డి, శ్రీకాంత్, నవీన్, లింబారావు, భీంరావు, చంద్రయ్య, అనంద్‌రావు, వసంతరావు పాల్గొన్నారు.

పాత కార్యకర్తలకు ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-తాంసి

గత ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలను గుర్తించి, పార్టీ పదవులతో పాటు గ్రామాల్లో ఎంపీ నిధులతో చేసే అభివృద్ధి పనుల్లో అవకాశం కల్పించాలని శుక్రవారం బీజేపీ తాంసి మండల ముఖ్యనాయకులు ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యకర్తలు, మండలాధ్యక్షునిగా సిరిగిరి మహేందర్‌ను ప్రకటించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే బీజేపీ లక్ష్యమని నాయకులు, కార్యకర్తలు, ఎటువంటి అపోహలకు పోకుండా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. ఎంపీ నిధులను కూడా సరి సమానంగా ప్రతి గ్రామం అభివృద్ధిలో భాగంగా నిధులు విడుదల చేయడం, కార్యకర్తల అభిప్రాయ మేరకే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజు, మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి, నారాయణ, మహేందర్, సదానందం, లస్మన్న, రామారావు, పోచ్చన్న, ఆనంద్, సంతోష్, సుభాష్, గంగాధర్, రాజు, లక్ష్మణ్, శంకర్, రాజు, దత్తు ఉన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



సైన్స్ ప్రయోగాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఉట్నూర్

మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రయివేట్ పాఠశాలల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారున. అనంతరం జంతుశాస్త్ర, వృక్ష శాస్త్ర, రసాయన శాస్త్ర, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్, ఇస్రో విజయాలపై వ్యాసరచన, క్యాన్సర్ మహమ్మారిపై పోస్టర్ తయారీ, ప్రదర్శన పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాదవ్ రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ సింగ్ మాట్లాడారు. నేటి విద్యార్థులు సర్ సీవీ రామన్‌ను ఆదర్శంగా తీసుకొని, ఏదైనా విషయంపై ఎందుకు, ఏమిటి, ఎలా అనే కోణంలో శాస్త్రీయ దృక్పథంను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సాయి ప్రసాద్, అధ్యాపకులు డా.ఎం. నర్సింగ్‌రావు, డా.రాణి, పీడీ డా.అనిత, ముజీబ్, కరుణాకర్, శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజశేఖర్, డా.రవీందర్, రాజ్ కుమార్, డా.కిషన్, తిరుపతి, డా.శ్రీనివాస్, డా. నవీన్, అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు గణేష్, ఉపేందర్, జంగుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : మండలంలోని యాపల్‌గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, నోబెల బహుమతి గ్రహిత సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.రాములు మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు పరిశోధన రంగంలో కూడా సైన్స్‌కు ఎంతో ప్రాధాన్యముందని వివరించారు. సీవీ రామన్ కృషిని వివరిస్తూ విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.వినోద్‌రెడ్డి, కె.శ్రీనివాస్‌రెడ్డి, జి. వెంకట్‌రాజు, కట్టా వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : నిర్మల్ పట్టణంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు పలు ప్రయోగాలు, ప్రాజెక్ట్ వర్క్స్ సొంతంగా తయారు చేసి ప్రదర్శించి, వాటి పనితీరును వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిజే డానియల్ మాట్లాడుతూ పిల్లల మనో వికాసానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ మేరీ మార్గరెట్, ఏసీఓ కల్పన, సైన్స్ టాప్ మహేష్, దీపిక, నరేష్, రాజు, రమాదేవి, మమతలు పాల్గొన్నారు.

తలమడుగు : మండలంలోని సుంకిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాస్‌స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వై.రాంరెడ్డి విద్యార్థులకి క్విజ్ పోటీలను నిర్వహించి, బహుమతులు అందజేశారు. ముందుగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సైన్స్ ప్రత్యేకత గురించి వివరించారు. క్విజ్ పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయుడు వై.రామ్‌రెడ్డి, శ్రీనివాస్ స్వామిలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.గజానన్, పి.సుకుమార్, ఆర్.సుజాత, సి.శ్రీనివాసరెడ్డి, పీడీ నాందేవ్ పాల్గొన్నారు.



నిర్మల్‌టౌన్



తలమడుగు

ఘనంగా మహనీయుల విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-తాండూర్

జాతీయ సైన్స్ దినోత్సవంను పురస్కరించుకొని పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం మహనీయుల విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగ ప్రశాంత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సుదర్శన్ బాల బోయిన, డైరెక్టర్ పూలే అంబేద్కర్ సెంటర్ ఫర్ ఫిలాసఫికల్ అండ్ ఇంగ్లీష్ ట్రెట్కనర్, రమేష్ విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా విధానం, ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ ఎదుర్కొంటున్న సవాళ్ళు, మూఢవిశ్వాసాలతో ప్రజలు వెనుకబాటుతనం తీరుపై వారు మాట్లాడారు. ఈ దేశానికి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, పెరియార్, అంబేద్కర్ చేసిన సేవలు గురించి విద్యార్థులకు వివరించారు. హైకోర్టు న్యాయవాది కాంపెల్లి ఉదయ్‌కాంత్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తులు కావడానికి పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక, మహనీయుల విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సువర్ణ బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు తోటపల్లి భూమన్న, తోకల రాజేశం తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు, కాంపల్లి శంకర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్, సీఓఈ బాలుర ప్రిన్సిపల్ శ్రీధర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు సరిత, విజయలక్ష్మి, విగ్రహ ప్రతిష్ఠ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుడిసెల శ్రీహరి, డిఆర్ శ్రీధర్, పాల్గొన్నారు.


బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో విగ్రహాలు ఆవిష్కరించిన ప్రముఖులు

యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం అధికారులతో నిరుద్యోగ యువత-శిక్షణ-ఉపాధి కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్యతపై శిక్షణ అందించి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతులకు జ్యూట్ బ్యాగుల తయారీ, ఎంబ్రాయిడరీ రంగాలలో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. యువతకు భవన నిర్మాణ రంగం, పిఓపి, పెయింటింగ్, ఎలక్ట్రీషియన్, మార్బుల్స్, ప్లంబింగ్, ఫ్లోరింగ్ వంటి వాటిపై శిక్షణ అందించాలని తెలిపారు. యువత ప్రస్తుత సమాజంలో డిమాండ్ ఉన్న రంగాలను ఎంచుకొని శిక్షణ పొంది జీవితంలో స్థిరపడే అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యువతకు శిక్షణ అందించాలని, జిల్లాలో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. వైద్యరంగంలో మహిళలకు నర్సింగ్, సహాయకుల ఉద్యోగాలకు డిమాండ్ ఉన్నందున వివిధ రంగాలలో శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి అశోక్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలలో బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పట్టణంలోని భుక్తాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత వారం-మహిళల శ్రేయస్సుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ మహిళా సాధికారతకు అందుబాటులో ఉన్న పొదుపులు, పెట్టుబడులు, రుణ సౌకర్యాలు, బీమా ఉత్పత్తుల గురించి వివరించారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ వెంకటస్వామి, మహతి పాల్గొన్నారు.

గురుకులాల్లో ఉపాధ్యాయులను నియమించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని మైనారిటీ గురుకులాల్లో ఉపాధ్యాయులను నియమించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఫలితాలు సాధిస్తామని అధికారులు చెబుతున్నారని, కానీ ఉపాధ్యాయుల నియామకంలో శ్రద్ధ తీసుకోవడం లేదని తెలిపారు. మైనార్టీ గురుకులాల్లో ఖాళీలకు జిల్లా మైనార్టీ అధికారిని బాధ్యులను చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయుల హెచ్ఆర్‌పై విచారణ జరిపించాలన్నారు. వెంటనే ఉపాధ్యాయుల నియామకంపై దృష్టి సారించి విద్యార్థుల ఉత్తమ ఫలితాలకు దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ పాల్గొన్నారు.

వేలాల జాతర ఆదాయం రూ.46.90లక్షలు

● 2.8 గ్రాముల బంగారం, 1 కిలో 450 గ్రాముల వెండి

నవతెలంగాణ-జైపూర్

మహా శివరాత్రిని పురస్కరించుకుని వేలాల మల్లన్న దర్శనార్థం తరలివచ్చిన భక్తుల ద్వారా వేలాల గట్టుమల్లన్నతో పాటు గ్రామంలో వెలిసిన మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా రూ. 46 లక్షల 90 వేల 265 నగదు సమకూరినట్లు ఈఓ రమేష్ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, ఎస్ఐ శ్రీధర్ పర్యవేక్షణలో భక్తులు సమర్పించిన కట్టుకానులకు సంబంధించిన హుండీలను లెక్కించారు. గట్టుమల్లన్న ఆదాయం ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.4 లక్షల 61 వేల 250, పట్నాల ద్వారా రూ. 1లక్ష 12 వేల 400, కేశఖండనం ద్వారా రూ. 22 వేల 280 కాగా హుండీ ద్వారా రూ.12 లక్షల 41 వేల 880, కొబ్బరికాయల విక్రయం ద్వారా రూ.11 వేలు నగదుగా సమకూరినట్లు తెలిపారు. గట్టుమల్లన్నకు భక్తులు 2 గ్రాములు బంగారం, 975 గ్రాముల వెండి సమర్పించినట్లు తెలిపారు. ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5 లక్షల 89 వేల 400, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3 లక్షల 53 వేల 650, పట్నాల ద్వారా రూ. 3 లక్షల 14 వేల 800, కేశఖండనం ద్వారా రూ.8 వేలు, కొబ్బరికాయల విక్రయం ద్వారా రూ.21 వేలు, హుండీ ద్వారా రూ. 15 లక్షల 55 వేల 605 నగదుగా సమకూరినట్లు తెలిపారు. కాగా వేలాల మల్లికార్జున స్వామికి 8 మిల్లీ గ్రాముల బంగారంతో పాటు 475 గ్రాముల వెండిని భక్తులు సమర్పించారు.


ఆలయంలో హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-భీమారం

మండలంలోని బీర్పంది గ్రామపంచాయతీ రాజీవ్‌తండాలో బానావత్ వెంకటేష్(27) ఇంట్లో ఉరేసుకున్నాడు. ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం...వెంకటేష్‌కు అదే గ్రామానికి చెందిన మీనాక్షితో ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసైన భార్యపై అనుమానంతో తరచూ గొడవలు జరిగేవి. గురువారం సైతం అత్తగారింటి వద్ద భార్యతో జరిగిన గొడవలో బీర్ బాటిల్‌తో తలపై కొట్టుకున్నాడు. తలకు గాయమైంది. అక్కడి నుండి ఇంటికి వెళ్లిపోయాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న వెంకటేష్ రాత్రి ఇంట్లో ఉన్న దూలానికి ఉరేసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఎంతకూ వెంకటేష్ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చూడగా దూలానికి ఉరేసుకొని ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్థలాన్ని ఎస్ఐ రాహుల్ పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి


ఫేర్వెల్ డే వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నవతెలంగాణ-లక్సెట్టిపేట

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలి అని వాగేశ్వరి కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో వాగేశ్వరి కళాశాల ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని, ఇష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వాగేశ్వర కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో, వివిధ హోదాల్లో పనిచేస్తున్నారని, ఈ విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని అప్పుడే ఈ ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు పుప్పిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెన్నంపెల్లి మహేందర్, గాదాసు సాగర్, గడిగొప్పుల శ్రీనివాస్, గుజ్జేటి నరేశ్, చంద వెంకటరమణ, చిలుకూరి వంశీ పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మంచిర్యాల

పట్టణంలోని హమాలీవాడ రైల్వే గేటు సమీపంలో శుక్రవారం నస్పూరి వినయ్(30) రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు జీఆర్పీ ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..మందమర్రి రామన్ కాలనీకి చెందిన వినయ్ సింగరేణిలో ప్రయివేటు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. మృతునికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ పొందుతున్న అధికారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-జైపూర్

సింగరేణి ఉద్యోగంలో చేరి వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఎస్టీపీపీ అడిషనల్ జనరల్ మేనేజర్(ఫైనాన్స్) సుధాకర్‌ను ఎస్టీపీపీ ఇన్‌చార్జి ఈడీ శ్రీనివాసులుతో కలిసి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక మీదుగా శుక్రవారం అడిషనల్ మేనేజర్ సుధాకర్‌తో గల అనుభవాలను గుర్తు చేసుకున్నారు. 30 సంవత్సరాల పాటు సింగరేణిలో వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించిన సుధాకర్ సంస్థకు చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. అడిషనల్ జనరల్ మేనేజర్‌గా వివిధ విభాగాధిపతులతో సత్సంబంధాలు నెరపిన ఆయన సంస్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఓఅండ్ఎం జెఎన్ సింగ్, ఏఐటీయూసీ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ బ్రాంచ్ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఏజీఎం సివిల్ ప్రసాద్, ఏజీఎం పర్చేజ్ సుధాకర్, ఏజీఎం ఈఅండ్ఎం మదన్‌మోహన, కార్పొరేట్ ఏజీఎం చక్రవర్తి, రామగుండం-3 ఏరియా ఫైనాన్స్ అధికారులు ఠాకూర్ మోహన్ సింగ్ పాల్గొన్నారు.


ఉద్యోగిని సన్మానిస్తున్న ఎస్టీపీపీ అధికారులు

ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తిరుమల ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్‌లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండ అనిల్ కుమార్, ట్రస్ట్ కమిటీ సభ్యులు సామల రవి, మని, బండ మల్లికార్జున్, రాజు యాదవ్, బండ సునీల్ కుమార్, అయతి సుమంత్, కుర్ర నరేష్, కచ్చా అరుణ్ సింగ్, కూరపాటి శివమణి, కౌశిక్‌రెడ్డి, అనుముల ఉశన్న, సుధాకర్, విజయ్ పాల్గొన్నారు.